# ఎఫ్రాయిము జీవితము నుండి ఆత్మీయ పాఠాలు

"ఎఫ్రాయిము నా కిష్టమైన కుమారుడా? నా ముద్దు బిడ్డా?"(యిర్మీయా 31:20)

ఐగుప్తులో యోసేపు ఉన్నతమైన స్థితికి హెచ్చించబడిన తరువాత యోసేపుకు కలిగిన ఇద్దరు కుమారులలో రెండవవాడు ఎఫ్రాయిము (ఆది 41:52). ఎఫ్రాయిము రెండవ కుమారుడైనప్పటికీ, యాకోబు యొక్క దీవెన వలన జ్యేష్ఠత్వపు దీవెనలను పొందెను (ఆది 48:17-20).

ఎఫ్రాయిము అనగా 'ఫలము' లేక 'అభివృద్ధి' అని అర్ధము! ఎఫ్రాయిము జ్యేష్ఠ కుమారుడుగా యెంచబడి (యిర్మీయా 31:9), దీవించబడి, ప్రేమించబడెను. "

ఎఫ్రాయిమును చెయ్యి పట్టుకొని వానికి నడకను నేర్పినవాడను నేనే; వారిని కౌగలించుకొనినవాడను నేనే; నేనే వారిని స్వస్థపరచిన వాడనైనను ఆ సంగతి వారికి మనస్సున పట్టలేదు. ఒకడు మనుష్యులను తోడుకొనిపోవునట్లుగా స్నేహ బంధములతో నేను వారిని బంధించి ఆకర్షించితిని; ఒకడు పశువుల మీదికి కాడిని తీసినట్లు నేను వారి కాడిని తీసి వారి యెదుట భోజనము పెట్టితిని" (హోషేయ 11:3,4) అని ప్రభువు అంటున్నాడు. అయితే ఎఫ్రాయిము దేవునిచే ఎంతగానో ప్రేమించబడి, దీవించబడిన తరువాత; ఆయనిచ్చు స్వస్థతను, విడుదలను పొందిన తరువాత దేవుని మరచిపోయెను.

ఈనాడనేకులు అర్హత లేనివారిగా ఉండి; దేవునిచే ప్రేమించబడి, అనేక రెట్లుగా దీవించబడిన తరువాత దేవుని విడిచి, లోకములో కలిసిపోయేవారిగా ఉన్నారు. ఎఫ్రాయిము వలె అనేక దోషములకు చోటిచ్చి, దేవుని దుఃఖపరచువారిగా ఉన్నారు.

## 1.ఎఫ్రాయిము విగ్రహములతో కలిసిపోయెను

(హోషేయ 4:17): దేవుడిచ్చిన పది ఆజ్ఞలలో మొదటి ఆజ్ఞ - 'నేనే మీ దేవుడను, దేని రూపమును చేసికొని దానికి మీరు సాగిలపడకూడదు' (నిర్గమ 20:1-4) అని చెప్పియున్నాడు. ఉన్నతమైన, పవిత్రమైన దేవుని స్థానాన్ని తీసుకొనేదే విగ్రహారాధన! "క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము?... దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? (2 కొరింథీ 6:15,16); నా మహిమను విగ్రహములకు చెందనియ్యను (యెషయా 42:8) అని రోషము గల దేవుడు సెలవిస్తున్నాడు.దేవుని స్థానములో మన కిష్టమైన దానిని ఉంచుకొని, దానినే దేవునిగా చేయటము విగ్రహారాధన! దేవుని వలె ఉండటానికి ఆశించేదే దయ్యము! "ఇక నేను చెప్పునదేమి? విగ్రహార్పితములో ఏమైన ఉన్నదనియైనను చెప్పెదనా? లేదు గాని, అన్యజను లర్పించు బలులు దేవునికి కాదు దయ్యములకే అర్పించుచున్నారని చెప్పుచున్నాను. మీరు దయ్యములతో పాలివారవుట నా కిష్టము లేదు”

(1 కొరింథీ 10:19,20).

## 2.ఎఫ్రాయిము అన్యులతో కలిసిపోయెను

(హోషేయ 7:8) దేవుడు మనలను లోకము నుండి వేరుచేసి, తన సాక్షులుగా జీవించాలని ఆశిస్తున్నాడు. అందుకే అవిశ్వాసులలతో విజ్జోకుడుగా ఉండకుడని (2 కొరింథీ 6:14); యీ లోక స్నేహము దేవునితో వైరమని, కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగునని (యాకోబు 4:4) ప్రభువు చెప్పియున్నాడు. గనుక ఈ లోకమునైనను, లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి (1 యోహాను 2:15) అని ప్రభువు చెప్పెను. అంతేగాక, మనం పౌలు చెప్పినట్లు మన యౌవనేచ్ఛ లను, లోకేచ్ఛలను విడిచి ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడా నీతిని, విశ్వాసమును, ప్రేమను, సమాధానమును వెంటాడాలి (2 తిమోతి 2:22).

## 3.ఎఫ్రాయిము ఎవరును త్రిప్పివేయని అప్పము వంటి వాడాయెను

(హోషేయ 7:8) త్రిప్పివేయని అప్పము ఒక ప్రక్క మాడినదిగాను, మరొక ప్రక్క ఉడకనదిగాను ఉండి; ఎందుకూ పనికిరానిదిగా ఉంటుంది. ద్వంద్వ స్వభావము, ద్విమనస్సు, రెండు స్థితులు దేవునికి అసహ్యము! 'ఎంత కాలము మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వాని ననుసరించుడి' (1 రాజులు 18:21) అని ఏలీయా చెప్పినప్పుడు జనులు మౌనంగా ఉన్నట్లు; నేడనేకులు ఒక స్థిరమైన తీర్మానము లేకయే వారి భక్తి జీవితాన్ని ఆచార పద్ధతులతో కొనసాగిస్తున్నారు. అందుకే ప్రభువు 'ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని, వారి హృదయము నాకు దూరముగా ఉన్నది' (యెషయా 29:13) అని; 'నోటి మాటలతో ప్రేమను కనుపరచుదురు గాని, వారి హృదయము లాభమును అపేక్షించుచున్నది' (యెహెజ్కేలు 33:31 అని అంటున్నాడు.ఈనాడనేకులు పైకి భక్తి గలవారి వలె ఉండి, దాని శక్తిని ఆశ్రయించనివారుగాను (2 తిమోతి 3:5); పెదవులతో భక్తిని కనుపరచుచు, హృదయములో లాభము నపేక్షించువారిగాను ఉంటున్నారు. అయితే వెచ్చగానైనను ఉండు లేక చల్లగానైనను ఉండు; నులివెచ్చనగా ఉంటే నిన్ను నోటి నుండి ఉమ్మివేయనుద్దేశించుచున్నానని ప్రభువు అంటున్నాడు (ప్రకటన 3:15,16). కాల్లిన అస్పష్ట చక్కగా భుజించవచ్చును, కాల్లనిదైతే కాల్లుగో తినవచ్చును! అయితే ఒక ప్రక్క, మాది, మరొక ప్రక్క పదివిగా ఉన్న అపవిము పాండేయతక తృప్తు, మరెందుకు పసికొరదు గదా!

## 4.ఎఫ్రాయిము అబద్ధములతో, మోసములతో నిండియున్నాడు

(హోషేయ 11:12) అబద్ధము తల్లి యెదలో యెవడు క్రియించెదగ, నీతిమంతులుగా, చెడుతనమును ఆస్వాదించుకొనువారిగా ఉండాలని కోరుచున్నాడు. అబద్ధము, తంత్రము, మోసము సాతాను సంబంధమైనవి. వాటిని ఆచరించేవారు సాతాను సంబంధులే (యోహాను 8:44). అబద్ధికులందరు అగ్నిగుండములో ఉందురు (ప్రకటన 21:8); అబద్ధమును ప్రేమించి జరిపినవారు దేవుని రాజ్యమునకు వెలుపట ఉందురు (ప్రకటన 22:15) దేవుని

వాక్యము నలుపుచున్నది. ఈనాడనేకులు భక్తితో యుక్తి చేయుటకు యత్నిస్తున్నారు. అయితే అబద్ధమును, మోసమును దేవుని తలంపు ఆలోచనకుమాటల్లో, క్రియల్లో ఎంతమాత్రము చోటీయనివారే యథార్థవంతులు!

## 5.ఎఫ్రాయిము గాలిని మేయుచున్నాడు

(హోషేయ 12:1) అనగా ఏమీ లేనిదాని కొరకు ప్రయాసపడుచున్నాడు; తృప్తిపరచని దాని కొరకు కష్టపడుచున్నాడు; వృథమైన వాటి కొరకు తన సమయమును వెచ్చించుచున్నాడని అర్థము! గాలి ఎటు మళ్ళితే అతడు మళ్ళుచున్నాడు గాని, లోకమంతా ఏ వైపు ఆలోచన చేయుచున్నదో ఆ వైపు అతడు లాగబడుచున్నాడు. అతనివారు గాలికి ఎదురు పోట్లు వేయ లేరు వల నుండురు గనుక ఎట్టి కార్యములలోను సఫలీకృతులు కాలేరు. దేవుడు మనలను తన ఆలోచనములో, తన స్వరూపములో చేసుకొని, తన వలె ఉండాలని ఆశించుచున్నాడు గాని; మనుష్యుడు అహంకారమునకు, మూర్తిమత్వానికీ చోరచిప్పి నెబుకద్నెజరు లాగ పశువు వలె గడ్డి మేయుటకు సిద్ధమగుచున్నాడు (దానియేలు 4:33). మనుష్యుడు సఫలీకృతుడు మర్చి, సఫలిని పూజించుచున్నాడు. వారి అదివేక హృదయముఅంధకారమైనందున (రోమా 1:21-25) 'తాను నరికిన తుండు కఱ్ఱను కొంత పొయ్యిలో పెట్టి, కట్టెలుగా ఉపయోగించి మాంసము వండుకొనును; కొంత రాజబెట్టి రొట్టె కాల్చుకొనును, మరికొంత కఱ్ఱ కాల్చి చలి కాచుకొనును; మిగిలిన కఱ్ఱను దేవతగా చేసి, నీవే నా దేవుడవు, నన్ను రక్షించుము అని ప్రార్థించును. అట్టివాడు బూడిదె తినుచున్నాడు, వాని మనస్సు మోసపోయినదై తప్పుదారిని వానిని తీసికొనిపోవుచున్నది, వాడు తన ఆత్మను రక్షించుకొనజాలడని బైబిలు చెప్పుచున్నది (యెషయా 44:14-20).

## 6.ఎఫ్రాయిము బుద్ధిలేని పిరికి గుండె గల గువ్వవలె నాయెను

(హోషేయ 7:11) దేవుడు మనకు కుమారత్వము నిచ్చి, ధైర్యశాలులుగా చేసెను గాని; ఆదాము అవిధేయత మనుష్యుని జీవితములోనికి భయమును తెచ్చెను (ఆది 3:10). ఆ భయము వలననే మానవుడు రకరకాల రోగాలకు గురియవుతూ, జీవిత కాల మంతయు మరణ భయమునకు లోబడి, సాతానుకు దాసుడవుచున్నాడు

(హెబ్రీ 2:14-15). పాపము మనుష్యుని పిరికివానిగా, ఏదియుచేతకానివానిగా చేయును. అయితే దేవుడు మనకు శక్తియు, ప్రేమయు, ఇంద్రియ నిగ్రహము గల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనము గల ఆత్మ నియ్యలేదు (2 తిమోతి 1:7).ఇట్టి హీనస్థితికి దిగజారిన ఎఫ్రాయిము తన నిజస్థితిని మరచి, తన భక్తిలో దిగజారెను. గనుక అతని భక్తి ఉదయమున కనబడు మేఘము వలెను, పెందలకడనే గతించు ప్రాతఃకాలపు మంచు వలెను, కిటికీలో గుండా పోవు పొగ వలెను ఉన్నది (హోషేయ 13:3). నేను ఐశ్వర్యవంతుడను, నాలో పాపము ఎవరును కనుపరచలేరు అన్న ఆధ్యాత్మిక అంధత్వములో ఉండెను (హోషేయ 12:8). అందుకే ప్రభువు ఎఫ్రాయిము దోషము నా యొద్ద ఉంచబడియున్నది; ఎఫ్రాయిము నాకు బహు కోపము పుట్టించెను; ఎఫ్రాయిము నాకు కోపమును, వేదనను పుట్టించుచున్నాడు అని అనెను (హోషేయ 12:14; 13:12).అయితే 'ఎఫ్రాయిము నా కిష్టమైన కుమారుడా, నా ముద్దు బిడ్డా, నేనెట్లు నీకు విరోధంగా మాట్లాడుదును; నీ మీద ఉన్న ప్రేమను బట్టి నీకు విరోధంగా మాట్లాడితే నా కడుపులో వేదనపుట్టుచున్నది'

అంటున్నాడు (యిర్మీయా 31:20). 'ఎఫ్రాయిము, నేనెట్లు నిన్ను విడిచిపెట్టెదను, నేను నిన్నెట్లు విసర్జించెదను, నా ముద్దు బిడ్డవైన నిన్ను నేనెట్లు నాశనము చేయుదును' అని దుఃఖపడుతున్నాడు (హోషేయ 11:8)

ఈనాడు ఎందరో దేవుని మేలులను అనుభవించి; ఆయనిచ్చే ఆశీర్వాదాలను, ఆధిక్యతలను పొంది, ఆయన కృపలో వర్ధిల్లి, ఆయన ప్రేమను అనుభవిస్తూ; అది చులకనగా యెంచి, ఆయన పైనే తిరుగబడేవారిగా; ఆయనను విడిచి, అన్యులను ఆశ్రయించేవారిగా; అబద్ధములలో, మోసములతో తమ జీవితము నింపకొనేవారిగా ఉన్నారు. అట్టివారు తమను ప్రేమించిన ప్రభువును ఎంతగా దుఃఖపరచుచున్నారో చూడండి! ఈ వర్తమానాన్ని చదువుతున్న మీరు అట్టి స్థితిలో ఉంటే వెంటనే ప్రభువు తట్టు తిరగండి! ఎఫ్రాయిము, నా కిష్టమైన కుమారుడా, నేనెట్లు నిన్ను విడిచెదను, నేనెట్లు నీకు విరోధంగా మాటలాడెదను అన్న ప్రభువు నేను నిన్ను కరుణింతును, నేను నిన్ను మరల నా వైపు త్రిప్పుకొందును, నేను నిన్ను గుణపరచెదను అంటున్నాడు (యిర్మీయా31:18-20).

అవును! మనం పాడైనప్పుడు దేవుడు మనలను నాశనమునకు వదలక, తండ్రి తన కిష్టమైన కుమారుని గద్దించి శిక్షించునట్లు (సామెతలు 3:11,12); దేవుడు మనలను శిక్షించినందుననే మనము ఆయన వైపు తిరుగగలుగుచున్నాము. “నీవు నన్ను శిక్షించితివి, కాడికి అలవాటు కాని కోడె దెబ్బలకు లోబడునట్లుగా నేను శిక్షకు లోబడుచున్నాను, నీవు నా దేవుడవైన యెహోవావు, నీవు నా మనస్సును త్రిప్పిన యెడల నేను తిరుగుదును అని ఎఫ్రాయిము అంగలార్చుచుండగా నేను ఇప్పుడే వినుచున్నాను” (యిర్మీయా 31:18) అని ప్రభువు అన్నట్లు ఎఫ్రాయిము శిక్షకు లోబడి, దేవుని వైపు తిరుగుట చూచుచున్నాము.

ఈ వర్తమానమును చదువుచున్న సోదరుడా! సోదరీ! దేవుని ఆశీర్వాదాలతో పెరిగి, అభివృద్ధి పొందుచున్న నీవు కాడికి అలవాటు లేని కోడె వలె నీ యిష్టాను సారముగా తిరుగుచున్నావేమో! నీ వ్యర్థమైన క్రియలతో నిన్ను నీవు నాశనం చేసుకొంటూ, దేవుని దుఃఖపరచేవాడిగాఉన్నావేమో! ఇప్పుడైనా ఆయన శిక్షకు లోబడి, ఆయన వైపుకు తిరుగుము! ఆయన కాడిని ఎత్తికొని ఆయనను వెంబడించుము! అప్పుడు నీవు దీవించబడుదువు, అనేకులకు దీవెనకరముగా ఉందువు! -